క్లుప్తంగా

ఉన్నతస్థాయికి చేరుకోవాలి



విద్యార్థులతో ఉపాధ్యాయులు, యాజమాన్యం

వైరా: విద్యార్థులు క్రమశిక్షణ, అంకిత భావంతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరడం ద్వారా తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని వైరాలోని మేరీ ఇమ్మాక్యులేట్ పాఠశాల కరస్పాండెంట్ సోఫియా, హెచ్ఎం రాజపుష్పం సూచించారు. పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం శనివారం నిర్వహించగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులందరూ పది జీపీఏ సాధించేలా ఇప్పటి నుంచే దృష్టి సారించాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బెన్నెట్, డీనియా మాథ్యూతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వైరారూరల్: మండలంలోని నూతన ముసలిమడుగు గ్రామంలోని తెలంగాణ గిరిజన సాంఘీక సంక్షేమ కళాశాల (ఎస్టీ గురుకులంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపు ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్రమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే గిరిజన విద్యార్థినీ తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2 లక్షల లోపు ఉండాలని సూచించారు. ఈ నెల 17 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

శ్రీ చక్రం బహూకరణ



శ్రీ చక్రమును బహూకరిస్తున్న ఉపేందర్, కమల దంపతులు

మధిర: మండలంలోని మునగాల గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయ శిఖరానికి మధిర పట్టణంలోని ప్రముఖ ఐరన్ అండ్ సిమెంట్ వ్యాపారి తూములూరి ఉపేందర్ కుటుంబ సభ్యులు శ్రీ చక్రమును బహూకరించారు. ఈ సందర్భంగా ఉపేందర్ కుటుంబానికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

దేవతా మూర్తుల ధాన్యాధివాసం

మధిర: స్థానిక శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయంలో ఈనెల 5న ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం గణపతి పూజ, రుద్రాభిషేకం, ధాన్యాధివాసం తదితర పూజలు నిర్వహించారు. దేవతమూర్తుల విగ్రహాలను పట్టణంలో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు దంపతులు, భక్తులు పీటలపై కూర్చున్నారు.

సీపీఐ ధర్నా

కొణిజర్ల: రైతులకు ఉదయం సమయంలో వ్యవసాయానికి ఏడు గంటల విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని సీపీఐ జిల్లా నాయకుడు యర్రా బాబు అన్నారు. గురువారం సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దగోపతి ఏడీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఈ రాయల సురేష్, లైన్ ఇన్స్పెక్టర్ కొర్లపాటి సీతారామయ్యకు వినతి పత్రాలు అందించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రమేష్, నాయకులు రాంబాబు, నాగభూషణం, సుదర్శన్, లక్ష్మీనారాయణ, శ్రీను, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించాలి

వైరారూరల్: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో దరఖాస్తు చేసుకున్న కూలీలకు 15 రోజుల్లో ఉపాధి కల్పించాలని కోరుతూ శనివారం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. స్త్రీ, పురుషులకు సమాన వేతనం కల్పించలన్నారు. పని దినాలు కల్పించకపోతే రోజు వారీ వేతనంలో సగభాగం కూలీలకు అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్జున్‌రావు, జానీ, దర్గయ్య, కిరణ్, కొండలరావు తదితరులున్నారు.

సెమినార్‌ను జయప్రదం చేయండి

మధిర: ఈ నెల 11న మధిర పట్టణంలో జరగబోయే డీవైఎఫ్ఐ రాష్ట్ర యంగ్ ఉమెన్ కన్వెన్షన్ ర్యాలీ సెమినార్‌ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని బోడెపూడి భవన్‌లో శనివారం జరిగిన డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కన్వెన్షన్‌కు రాష్ట్రవ్యాప్తంగా 200 మంది యంగ్ ఉమెన్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక ఉద్యమ కార్యకర్త పీఏ దేవి హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ పట్టణ, మండల అధ్యక్షుడు దోర్నాల విజయ్, ఎస్.కే సైదులు, గోపి, శ్రీను, కిరణ్, ఆనంద్, సాయి పాల్గొన్నారు.

అభివృద్ధి వనం.. రామానుజవరం

ఆ గ్రామంలో అన్నీ ప్రత్యేకతలే..


- అతి పెద్ద శివుడు, బుద్ధుడి విగ్రహాలు.. కడియం మొక్కలు
- వరుసగా రెండు దఫాలుగా ఏకగ్రీవమైన పాలకవర్గం
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి



శ్మశానవాటిక మార్గంలో ఇరువైపులా మొక్కలు



మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దనున్న చెరువు



ఆర్అండ్‌బీ రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన 30 అడుగుల శివుడి విగ్రహం

SUNDAY SPECIAL

తల్లాడ: అభివృద్ధిలోనే కాదు ప్రభుత్వ పథకాలు, పాలకవర్గాల ఎన్నికలోనూ ఆ గ్రామం ఆదర్శంగా నిలుస్తోంది. ప్రభుత్వ నిధుల్లో ప్రతీ రూపాయి అభివృద్ధికి సక్రమంగా వినియోగిస్తూ ఆదర్శంగా రూపుదిద్దుకుంటోంది. ప్రభుత్వ నిధులకు తోడు సర్పంచ్ కృషి, సొంత నిధులు కూడా వెచ్చిస్తుండడం అభివృద్ధిలో దూసుకెళ్తోంది తల్లాడ మండలంలోని రామానుజవరం! తనకు ఉన్న భూమిని ఎకరం మేర పల్లె ప్రకృతి వనానికి దానం చేసిన సర్పంచ్ శీలం కోటారెడ్డి... తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా గెలిపించిన ప్రజలు, గ్రామాభివృద్ధి కోసం పరితపిస్తున్నారు. కాగా, ఆయన శీలం శివపార్వతి గతంలో సర్పంచ్‌గా, ప్రస్తుతం గ్రామ ఎంపీటీసీగా పనిచేస్తున్నారు.

అభివృద్ధిలో ఆదర్శం..

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గ్రామపంచాయతీకి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగిస్తూ రామానుజపురం గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు. పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటిక, ఆర్చీ నిర్మాణాలు, తడి, పొడి చెత్త షెడ్లు, రైతు వేదిక, అవెన్యూ ప్లాంటేషన్, ట్యాంక్ బండ్ ప్లాంటేషన్, సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, అంతర్గత రోడ్డు నిర్మాణం వంటి పనులు పూర్తయ్యాయి. అలాగే, స్థానిక మొక్కలే కాకుండా కడియం నుంచి ప్రత్యేకమైన మొక్కలు తెప్పించి నాటడంతో గ్రామం పచ్చదనంతో పరిఢవిల్లుతోంది. నాలుగేళ్ల క్రితం నాటిన మామిడి, పనస, జామ, నిమ్మ, చింత, నేరేడు, అరటి, కొబ్బరి, బొప్పాయి తదితర మొక్కలు ఇప్పుడు పెరిగి పెద్దవై ఫలాలనిస్తున్నాయి. అలాగే, పూల మొక్కలు నాటడంతో గ్రామానికి కొత్త అందం సంతరించుకుంది.

అతి పెద్ద శివుడి, బుద్ధ విగ్రహాలు..

గ్రామంలోని శ్మశాన వాటికకు ముందు బీటీ రోడ్డు పక్కన రాష్ట్రంలోనే అతిపెద్ద శివుడి విగ్రహం(30 అడుగుల ఎత్తు) ఏర్పాటు చేశారు. అలాగే, చుట్టూ పార్క్ మాదిరి తీర్చిదిద్దగా ఇటీవల తల్లాడ మండలం పర్యటనకు వచ్చిన మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్‌లు సర్పంచ్‌ను అభినందించారు. అలాగే, రామానుజవరం చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్ది, మధ్యలో 18 అడుగుల బుద్ధుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసే పనులు కొనసాగుతున్నాయి. చెరువు కట్ట నుంచి మధ్యలో ఏర్పాటు చేసిన బుద్ధుడి విగ్రహం వద్దకు వెళ్లేందుకు దారి నిర్మించనుండగా.. రూ.20 లక్షలు వ్యయం కానుందని అంచనా. ఇక చెరువులో బోటు షికారు, పక్కనే ఉన్న మామిడి తోటలోనూ పార్క్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి.

భవిష్యత్‌లో పర్యాటక కేంద్రంగా..



మా గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా ప్రణాళికాయుతంగా అభివృద్ధి చేస్తున్నాం. ప్రభుత్వం ఇస్తున్న నిధులకు తోడు గ్రామస్తుల సహకారంతో పనులు జరుగుతున్నాయి. మినీ ట్యాంక్ బండ్ పనులు, చెరువులో బోటు షికారు తదితర పనులు చురుగ్గా సాగుతున్నాయి.

– శీలం కోటారెడ్డి, సర్పంచ్

అద్భుతంగా అభివృద్ధి..



మా గ్రామం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందింది. గతంలో లేని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. పల్లె ప్రకృతిలోని శివుడు, బుద్ధ విగ్రహాలు ఆకర్షణగా నిలుస్తుండగా, కడియం నుంచి తెప్పించి నాటిన వివిధ రకాల పండ్లు, పూల మొక్కలతో కొత్త అందం సంతరించుకుంది.

– కోదూరి శంకర్, గ్రామస్తుడు

అన్ని సౌకర్యాలు సమకూర్చారు..



గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారు. ముఖ్యంగా రహదారులు, రహదారికి రెండు వైపులా స్వాగతం పలికే విధంగా పూలు, పండ్ల మొక్కలు ఎంతో అందంగా కన్పిస్తున్నాయి. అభివృద్ధిలో ఇతర గ్రామాలతో పోలిస్తే మా గ్రామం ఆదర్శంగా రూపుదిద్దుకుంటోంది.

– కొప్పు యాదగిరి, గీత కార్మికుడు

ముగిసిన రక్షణగిరి పుణ్యక్షేత్రం ఉత్సవాలు



అయ్యవారిగూడెంలో ప్రార్థనలు చేస్తున్న విచారణ గురువులు

ఎర్రుపాలెం: మండలంలోని అయ్యవారిగూడెంలో గత మూడు రోజులు నిర్వహిస్తున్న రక్షణగిరి పుణ్యక్షేత్రం ఉత్సవాలు శుక్రవారం అర్ధరాత్రితో ముగిశాయి మూడో రోజు వరంగల్ పీఠాధిపతులు, ఖమ్మం పీఠం అపోస్తలిక పాలనాధికారి ఉడుముల బాల దివ్య హస్తాలతో నూతన దేవాలయానికి శంకుస్థాపన చేశారు. రక్షణగిరి నాధుని స్వరూపంతో వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అన్నదానం చేశారు. ఈ పార్థనలో రెవరెండ్ ఫాదర్ ఐజాక్, సర్పంచ్ రామారావు, పలు గ్రామాలకు చెందిన సంఘస్తులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి



మానవతారాయ్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

సత్తుపల్లి: ఇటీవల సీఎం కేసీఆర్ ఖమ్మం పర్యటన సందర్భంగా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలకు ప్రకటించిన నిధులను వెంటనే విడుదల చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ డిమాండ్ చేశారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రను శనివారం ఆయన సత్తుపల్లి మండలం రామానగరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి రాహుల్‌గాంధీ సందేశ లేఖలు అందజేశాక మానవతారాయ్ మాట్లాడారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే నిరుపేదలందరికి ఇళ్లు ఇస్తామని తెలిపారు. నాయకులు నున్నా రామకృష్ణ, రావి నాగేశ్వరరావు, చెన్నారావు, కృష్ణ, ఫజల్‌బాబా, సురేష్, ఆనందరావు, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

దాతల సాయంతో.. గుడి నిర్మాణం

– నేడు ప్రతిష్ఠాపన వేడుకలు



ఎర్రగుంటపాడులో నూతనంగా నిర్మించిన ఆలయం

వేంసూరు: అందరు సంఘటితంగా చేయి కలిపి ఎంత పనినైన పూర్తి చేయవచ్చునని ఎర్రగుంట పాడు గ్రామస్తులు నిజం చేశారు. దాదాపు రూ.70 లక్షలతో గుడి నిర్మాణం పూర్తి చేసి ఈ నెల 1 నుంచి 5 వరకు ప్రతిష్ఠ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆలయ నిర్మాణానికి నోస్కీ ల్యాబ్ ఎండీ డాక్టర్ భీమిరెడ్డి సత్యనారాయణరెడ్డి సుమారు రూ.50 లక్షలు గుడి నిర్మాణానికి విరాళంగా అందించి తన భక్తిని చాటుకున్నారు. అంతే కాకుండా తన సొంత ఊరు కావడంతో గ్రామాభివృద్ధికి కృషి చేసి ఆదర్శంగా నిలిచారు. అదే విధంగా గ్రామానికి చెందిన చిలుకురి దామోదర్ రెడ్డి 3 కుంటల భూమిని అందించారు. మరో రూ.15 లక్షలు విరాళాలు సేకరించి ఎట్టకేలకు నిర్మాణం పూర్తి చేశారు.

నేడు వేడుకలు..

దాదాపు రూ.70 లక్షలతో నిర్మించిన ఎర్రగుంటపాడు రామాలయం ప్రతిష్ఠ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ జయ విజయ గణపతి, శిఖర జీవధ్వజ, గ్రామ శీతల పరమేశ్వరి, ముత్యాలమ్మ, పోతురాజు, నూతన యంత్రమూర్తి ప్రతిష్ఠామహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం కలాన్యాసహోమం, ఆలయ బలిహరణలు, గోజ్వాలా దర్శనము, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం, శాంతి కల్యాణం పండిత ఆశీర్వవచనం, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

ఘనంగా శ్రీనివాస కల్యాణం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో గల శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాస శాంతి కల్యాణమహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. పట్టణానికి చెందిన న్యాయవాది సోమిశెట్టి శ్రీధర్ రూ.50,116లు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, చల్లగుండ్ల కృష్ణయ్య, చల్లగుళ్ల నర్సింహారావు, అంకమరాజు, చంద్రారెడ్డి, రఘు, రమేష్‌రెడ్డి, విష్ణురెడ్డి, సురేష్, దామోదర్, వెంకటేశ్వర్లు, గణేష్, సందీప్ పాల్గొన్నారు.

ప్లకార్డులతో విద్యార్థుల ప్రదర్శన

వైరారూరల్: మండలంలోని కొత్త ముసలిమడుగులోని ఎస్టీ గురుకులంలో శనివారం 'హర్ వాయిస్ పరిచయం'క్యాంపు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినులు అంతర్ సౌందర్యం, బాహ్యా సౌందర్యంపై అవగాహన కల్పిస్తూ.. ప్లకార్డులతో ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్రమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి



చిన్నారులకు టీకా వేస్తున్న దృశ్యం

సత్తుపల్లి: చిన్నారులను తొమ్మిది రకాల ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించేందుకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని గంగారం పీహెచ్‌సీ వైద్యుడు అవినాష్ అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు టీకాలు చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అన్నమ్మ, ఏఎన్ఎం కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

చింతకాని: మండలంలోని పాతర్లపాడు, నాగులవంచ రైల్వేకాలనీ గ్రామాల్లో దాతలు అందజేసిన దుప్పట్లను గ్రామసర్పంచ్ కాంద్రపిచ్చయ్య శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ చేయూతను అందించాలని తెలిపారు. దివ్యాంగులకు దుప్పట్లు అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు ప్రసాద్‌రావు, ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గాభవాని, రామారావు, పుల్లయ్య, ఐఈఆర్పీ కేఎస్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి అంతర్గత పరిశీలన

వైరా: పదో తరగతి విద్యార్థుల ప్రాజెక్ట్ నిర్మాణాల అంతర్గత మూల్యాంకనాల తనిఖీ కార్యక్రమం ఈ నెల 6 నుంచి 9 వరకు నిర్వహించనున్నట్లు ఎంఈఓ కె.వెంకటేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మూడు టీమ్‌ల ఉపాధ్యాయుల బృందం తనిఖీలు నిర్వహించనున్నారని తెలిపారు. గరికపాడు, గొల్లపూడి, రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం లు సీహెచ్.శ్రీనివాసరావు, పి.వీరభద్రరావు, పి.శివన్నారాయణ టీమ్ లీడర్లుగా వ్యవహరించనున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయుల నిరసన

సత్తుపల్లిటౌన్: మార్చి–2023 ఇంటర్ పరీక్షలు ముగిసే వరకు ఇంటర్మీడియట్ విద్యా బోర్డు కమిషనర్‌గా నవీన్ మిట్టల్‌ను కొనసాగించాలని సత్తుపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, కాంట్రాక్టు జూనియర్ లెక్చలర్లు శనివారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ప్లకార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో పేదలకు అన్యాయం



సత్తుపల్లిరూరల్: ఎంపీడీఓ సీహెచ్ సుభాషిణికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్/ఎర్రుపాలెం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేదలకు అన్యాయం జరిగిందని ఏఐపీకేఎంఎస్ జిల్లా కోశాధికారి గంటా శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య అన్నారు. ఈ సందర్భంగా ఎర్రుపాలెం మండలంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం వీరయ్యతో పాటు పలువురు నాయకులు బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. సత్తుపల్లి మండలంలోని బడ్జెట్‌ను నిరసిస్తూ ఎంపీడీఓ సీహెచ్ సుభాషిణికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ కార్మికుడికి 200 రోజులు పని దినాలను ప్రభుత్వమే కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు శరత్, నాగిరెడ్డి, రాఘవులు, రాంబాబు, నాగరాజు, నర్సింహారావు, నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, నాగులవంచ వెంకట్రామయ్య, నాగులమీర, గామాసు జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న అంబటి వెంకటేశ్వర్లు

చింతకాని: మండలంలోని లచ్చగూడెం, బస్వాపురం గ్రామాల్లో లబ్ధిదారులకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న లచ్చగూడెం గ్రామానికి చెందిన యలమద్ది నిర్మల, పులిపాటి శేషగిరి, పెద్ది మౌనిక, బస్వాపురం గ్రామానికి చెందిన బుడంచర్ల పాపయ్యలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన రూ.74 వేల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు గోపి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గోవిందరావు, బందెల నాగార్జున్, నాయకులు రమేష్, నారాయణ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఏఐటీయూసీ



మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ

కల్లూరు: మిడ్ డే మీల్స్ కార్మికులకు అండగా ఏఐటీయూసీ ఉంటుందని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ పేర్కొన్నారు. కల్లూరులో శనివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏఐటీయూసీ దశలవారి పోరాటాల ఫలితమే ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంచి జీఓ నంబర్ 8 విడుదల చేసిందన్నారు. అదే విధంగా ఏరియర్స్ చెల్లించాలన్నారు. జీఓ విడుదల చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎండీఎం వర్కింగ్ యూనియన్ జిల్లా కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు, కార్మిక సంఘ నాయకులు దామాల దయాకర్‌రావు, కొత్తపల్లి వెంకటనారాయణ, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి విరాళం



నగదు అందజేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తల్లాడ: మండలంలోని మిట్టపల్లి గ్రామంలో చేపట్టిన మల్లికార్జున స్వామి ఆలయ పునఃనిర్మాణానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.60 వేలు విరాళం అందజేశారు. కమిటీ సభ్యులు ఆలయ పునఃనిర్మాణ ఆవశ్యకతను పొంగులేటి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన ఆలయ కమిటీ చైర్మన్ చిత్తలూరి నరసింహారావుకు 60 వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాగంటి కృష్ణయ్య, రవి, శ్రీనివాసరావు, అప్పారావు, శ్రీను, వెంకటేశ్వర్లు, నరసింహారావు, రమేష్, సత్యమూర్తి, బాజీ, బలరాం, పిచ్చయ్య, మోహన్‌రావు పాల్గొన్నారు.

కేన్సర్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మనోరమ

మధిర: ప్రపంచ కేన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా మధిర పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం కేన్సర్ వ్యాధిపై గైనకాలజిస్ట్ డాక్టర్ మనోరమ అవగాహన కల్పించారు. క్యాన్సర్ వ్యాధిని ఏ విధంగా గుర్తించాలి, చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్డులోని వేప చెట్టు సెంటర్‌లో ఉన్న రమ ఆస్పత్రిలో మహిళలకు కేన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

'టాలెంట్'విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లిటౌన్: హైద్రాబాద్‌లోని ఇండియాస్ బ్రిలియంట్స్ ఒలింపిడ్ అసోసియేటెడ్ విత్ ట్రూ ఇంజనీర్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు నిర్వహించిన డ్రాయింగ్ ఒలంపియాడ్‌లో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. డ్రాయింగ్ ఒలింపియాడ్‌లో స్కూల్ టాపర్‌గా జ్ఞానిత్య విజయం సాధించి షీల్డ్, గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రంను ఒలంపియాడ్ ఫౌండేషన్ డైరెక్టర్ రామకృష్ణ, జిల్లా ఇన్‌చార్జ్ కావ్య చేతుల మీదుగా అందుకున్నారు. అదేవిధంగా అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్, మెరిట్ సర్టిఫికెట్ అందుకోవటం జరిగిందన్నారు. విజేతలను టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ పులి అరుణ, ఉపాధ్యాయులు అభినందించారు.

శివాలయం అభివృద్ధికి నగదు వితరణ

చింతకాని: మండలంలోని పాతర్లపాడు గ్రామంలోని పురాతన శివాలయం అభివృద్ధికి యడవల్లి సైదులు, సావిత్రమ్మ జ్ఞాపకార్థం వారి మనువడు పోతగాని పుల్లారావు శనివారం రూ.50 వేలు నగదు వితరణ చేశాడు. పురాతన దేవాలయమైన శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నగదును అందజేసిన పుల్లారావును గ్రామపెద్దలు అభినందించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పిచ్చయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు ప్రసాద్‌రావు, ఆలయ అర్చకుడు సీతారామశాస్త్రి, గ్రామపెద్దలు పోతగాని గురవయ్య, సామినేని అప్పారావు, చలపతిరావు, బాలాజీ, వెంకటేశ్వర్లు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి వాటర్ ఫిల్టర్..

కారేపల్లి: మండలంలోని వెంకిట్యాతండా అంగన్‌వాడీ కేంద్రానికి అదే గ్రామానికి చెందిన వాంకుడోతు కృష్ణ, సంగీత దంపతులు వాటర్ ఫిల్టర్‌ను శనివారం అందించారు. వారి కుమారుడు యశ్వంత్ పుట్టిన రోజు సందర్భంగా ఈ ఫిల్టర్‌ను అందిచడం జరిగింది. దీంతో కృష్ణ దంపతులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జర్పుల శాంతి, అన్నమ్మ, ఆయా సింగమ్మ, ఆశా కార్యకర్త రాధా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోపయ్య స్వాముల ఇరుముడి

చింతకాని: మండలంలోని మత్కేపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం గోపయ్య స్వామి మాలను ధరించిన స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని 50 మంది స్వాములు గోపయ్య స్వామి మాలను ధరించి 41 రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించి తిరుపతి రామ్మూర్తి గురుస్వామిచే ఇరుముడి కట్టించుకున్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం ట్రాక్టర్‌పై గోపయ్య స్వామి, తిరుపతమ్మ తల్లి విగ్రహాలను ఉంచి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

డ్రైవర్లు నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న పసుపులేటి నాగేశ్వరరావు

సత్తుపల్లి: ఆర్టీసీ డ్రైవర్లతో పాటు అద్దె బస్సు డ్రైవర్లు నిబంధనలు తప్పక పాటించాలని విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. శనివారం సత్తుపల్లి డిపోలో డీఎం రాజ్యలక్ష్మి అధ్యక్షతన డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పోటీ పెరిగిన నేపథ్యంలో ఎప్పటికప్పుడు బస్సుల కండీషన్ మెరుగు పరచటంతో పాటు ప్రయాణికులతో మర్యాదగా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ డీఎం విజయశ్రీ, సూపర్‌వైజర్లు అలీ, పసుపులేటి సుబ్బారావు, డ్రైవర్లు పాల్గొన్నారు.